https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 6
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శుక్రవారం / సెప్టెంబర్ 30 / 2022
https://vijayamdaily.com






## రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు

# గడ్డుకాలం తప్పదా..?

- బలం లేక ప్రభుత్వ పథకాలను నమ్ముకుంటున్న రేగ...
- ఎంపీ ఎన్నికల్లో ఓట్లు ఎందుకు పడలేదు..?
- రాబోయే ఎన్నికల్లో ఆదరిస్తారని గ్యారెంటీ ఏమిటి..?
- విలేకరులకు దళిత బంధు ప్రకటనపై ఎంతవరకు న్యాయం జరిగేను..?
- ప్రభుత్వ పథకాలలో బీసీలకు దక్కని ప్రాధాన్యత..
- అసంతృప్తిలో బీసీ ఓటర్లు...?

**మణుగూరు, సెప్టెంబర్ 29, (విజయం న్యూస్):** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి మళ్లీ గడ్డకాలం తప్పదా..? అనే సందేహాలు నియోజకవర్గ వ్యాప్తంగా వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణ ఉద్యమ జ్వాలలు ఉవ్వెత్తిన ఎగిసిపడి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొదటి ఎన్నికల్లో సైతం పినపాక నియోజకవర్గంలో ఆ పార్టీకి పరాజయం తప్పలేదు. అలాగే రాష్ట్రంలో అత్యధిక మెజార్టీ సాధించిన రెండోసారి ఎన్నికల్లో కూడా పినపాక నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి పరాజయం పాలు కాక తప్పలేదు. గత పరిస్థితుల దృష్ట్యా చూస్తే రానున్న ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కష్టంగా మారే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో జిల్లా వ్యాప్తంగా అధికార పార్టీలో వర్గ పోరు రగులుతోంది. టిఆర్ఎస్ పార్టీలో జిల్లా నాయకులు మాజీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుళ్లూరు బ్రహ్మయ్య, వంటి రాజకీయ దురంధరులతోపాటు

- మిగతా 2లో





# ప్రజల ఆరోగ్యం... ప్రభుత్వ బాధ్యత

- వైద్యరంగంపై ప్రభుత్వం భారీగా బడ్జెట్ కేటాయించింది
- ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయి
- అన్ని రోగాలకు పరీక్షలు చేసే యంత్రాలు మన ఆసుపత్రిలో ఉండటం అదృష్టం
- రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 29(విజయంన్యూస్):** ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం బడ్జెట్ లో అధిక నిధులు. వైద్య, ఆరోగ్యంపై ప్రభుత్వం పటిష్ట చర్యలు. కనీస వ్యాయామంతో ఎన్నో మంచి ఫలితాలు. జిల్లాకు క్యాన్సర్ కేర్ ఆసుపత్రికి మంజూరు. రానున్న రోజుల్లో కేన్సర్ సంబంధిత అన్ని చికిత్సలు, వైద్యం ఇక్కడే అందిస్తాం. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. "ప్రజల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని, ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా గురువారం ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్డియాక్ హెల్త్ చెకప్ క్యాంపు ను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతున్న జీవన విధానం

- మిగతా 3లో



# పోడు భూముల సర్వే ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి

### సమీక్ష సమావేశంలో అధికారులకు సూచించిన కలెక్టర్

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 29(విజయంన్యూస్):** పోడు భూముల సర్వే ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో పోడు భూముల పట్టాలకు సంబంధించి చేపట్టాల్సిన ప్రక్రియపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోడు భూముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, తదనుగుణంగా అధికారులు ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మొదటగా సర్వే ప్రక్రియ చేపట్టి, అనంతరం క్షేత్ర పరిశీలన చేయాలన్నారు. జిల్లాలో గతంలో 2008 నుండి ఇప్పటి వరకు 13276 దరఖాస్తులు, 35766.51 ఎకరాలకు సంబంధించి రాగా, 6143 దరఖాస్తుదారులకు 17861.43 ఎకరాలు ఆర్ఓఎస్ఆర్ పట్టాలు

- మిగతా 2లో

## పోడు భూముల సర్వే ప్రక్రియ
# వెంటనే ప్రారంభించాలి

**(మొదటి పేజీ తరువాయి)**
అందజేశామన్నారు. ప్రస్తుతం క్రొత్తగా జిల్లా వ్యాప్తంగా 94 గ్రామ పంచాయతీలకు సంబంధించి, 132 అవాసాలకుగాను 18295 దరఖాస్తులు 42409.04 ఎకరాలకు సంబంధించి వచ్చాయన్నారు. సర్వే, క్షేత్ర పరిశీలనకు 48 టీములు ఏర్పాటుచేసినట్లు ఆయన అన్నారు. ప్రక్రియ కార్యాచరణ రూపొందించి, వెంటనే అమలుచేయాలన్నారు. గ్రామ పంచాయతీని ఒక యూనిట్ గా తీసుకొని, ప్రతి ఆవాసంలో గ్రామసభ నిర్వహించాలన్నారు. ఎంపీడీఓలు, తహశీల్దార్లు, ఎస్ఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటుచేసి, ప్రక్రియపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. మండల స్థాయి సమావేశాలు నిర్వహించాలన్నారు. అటవీ, రెవిన్యూ, పోలీస్ శాఖలు గ్రూప్ కౌన్సిలింగ్‌లు చేపట్టి, దరఖాస్తు దారులకు అవగాహన కల్పించాలన్నారు. క్రొత్తగా అటవీ భూమి ఆక్రమణలు చేయరాదని కలెక్టర్ అన్నారు. క్రొత్తగా ఆక్రమణలు చేసిన వారి విషయంలో వారికి అంతకుముందు వున్న ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పునఃపరి శీలన చేసి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. క్రొత్తగా అటవీ భూముల ఆక్రమణలు జరిగితే సంబంధిత గ్రామ సర్పంచ్ అధికారుల దృష్టికి తేవాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నడుచుకుంటూ, అర్హులైన దరఖాస్తుదారులకు న్యాయం చేయాలని, ఇకముందు అటవీ భూమి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం ఐటిడిఎ పీవో గౌతమ్ పోట్రూ, అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, జిల్లా ఆటవీ అధికారి సిద్దార్డ్ విక్రమ్ సింగ్, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కృష్ణా నాయక్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాము, అధికారులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు గడ్డుకాలం తప్పదా..?

**(మొదటి పేజీ తరువాయి)**
టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నియోజకవర్గంలో రేగా కాంతారావుకు దూరంగా ఉంటూ.. అదే పార్టీలో కొనసాగుతూ తమదైన శైలిలో ప్రత్యేక పర్యటనలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. దీంతో అధికార పార్టీలో వర్గ పోరు రోజురోజుకు ముదురుతూ వస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీలో నెలకొన్న వర్గ పోరు పోటీ పార్టీలకు అనుకూలంగా మారే అవకాశాలు లేకపోలేదని రాజకీయ సీనియర్ నాయకులు చర్చించుకుంటున్నారు. పొంగులేటి వర్గం టిఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ సారి ఎలాగైనా టికెట్ సాధించుకోవాలని గట్టి పట్టుదలతో ఉన్నట్టు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం సాగుతోంది. టిఆర్ఎస్ అధిష్టానం పాయం వెంకటేశ్వర్లు కి టికెట్ ఇవ్వని పక్షంలో మరో పార్టీ నుండి అయినా పాయం వెంకటేశ్వర్లుని పోటీకి నిలిపి ఎలాగయినా గెలిపించుకోవాలన్న పట్టుదలతో పొంగులేటి ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. అనతి కాలంలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వీరాభిమానులను కలిగి ఉన్న పొంగులేటి పినపాక నియోజకవర్గం లో చక్రం తిప్పుతుండడం అలాగే రేగా అనుచరుల ఆగడాలు భూ దందాలు, ఇసుక మాఫియా, ప్రైవేట్ సెటిల్మెంట్లు వల్ల నియోజకవర్గంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం తో రేగాకు రానున్న ఎన్నికలలో భారీ నష్టం వాటిల్లే విధంగా ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రేగా కాంతారావు పార్టీ పథకాలను నమ్ముకొని ముందుకు సాగుతున్నారన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసి తన గెలుపుకు బాటలు వేసుకోవాలన్న ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే ప్రభుత్వ పథకాలు కూడా పూర్తిస్థాయిలో అర్హులకు అందడం లేదన్న విమర్శలు నియోజకవర్గ వ్యాప్తంగా వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకం అర్హులైన దళితులను ఎంపిక చేయకుండా అనర్హులకు ఆయన వెంట తిరిగే కార్యకర్తలకే కేటాయించి నట్లు నియోజకవర్గ దళిత కుటుంబాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంతోమంది నిరుపేద దళితులు తమను దళిత బందుకు ఎంపిక చేయలేదని.. తమ ప్రాంతంలోనే అన్నీ ఉన్న దళితులకే దళిత బంధు పథకం ఇచ్చేందుకు రేగా కాంతారావు ఎంపికలు జరిపారు అంటూ బాహాటంగానే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే దళిత బంధు పథకం అమలుతో నియోజకవర్గంలో మెజారిటీ ఓటు బ్యాంకు ఉన్న ఎస్టీ బీసీ ఓసీ ఓటర్లు టిఆర్ఎస్ పార్టీపై గుర్రుగా ఉన్నట్లు కనిపిస్తోంది. దళిత ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన పథకం కొందరు దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదా.? అన్న వ్యాఖ్యానాలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా ఎస్టీ, బీసీ, ఓసి ఓటర్లు సైతం టిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా మారే అవకాశాలు లేకపోలేదు అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తం మీద ఆదరణ సాధించేందుకు ప్రవేశపెట్టిన పథకాలు పార్టీకి ఉన్న ఆదరణను కూడా దెబ్బతీసే పరిస్థితి ఏర్పడుతోందా.? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గత ఎంపీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓట్లు పోలైన పరిస్థితిని బట్టి అంచనా వేసినా రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ఓటమి కష్టాలు తప్పవనే రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పినపాక నియోజకవర్గం లో గెలుస్తాడన్న ధీమా కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దళిత బంధు పథకం అమలుపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తం మీద పినపాక నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థికి గడ్డుకాలం తప్పదనే అన్న వ్యాఖ్యానాలు నియోజకవర్గ వ్యాప్తంగా బలంగా వినిపిస్తున్నాయి. టిఆర్ఎస్ పార్టీలో నెలకొన్న వర్గ పోరు.. పార్టీపై ప్రజల్లో పెరుగు తున్న అసంతృప్తి.. పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు పోకడలు అన్నీ కలిపి ఏ పార్టీ అభ్యర్థికి మేలు చేస్తాయో నన్న వ్యాఖ్యానాల సైతం సర్వత్ర వినిపిస్తున్నాయి. మొత్తం మీద ఎవరి వ్యూహాలు ఫలిస్తాయో... ఎవరు విజయం సాధిస్తారో తెలియని సందిగ్ధావస్థలో నియోజకవర్గ ప్రజలు ఉన్నారు.



# వైద్యులు రోగులకు మెరిగైన సేవలందాలి

### వైద్య సిబ్బందికి సూచించిన కలెక్టర్

**ఖమ్మంప్రతినిది, సెప్టెంబర్ 22(విజయంన్యూస్):** వైద్యులు రోగులకు మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా ప్రధాన ఆసుపత్రి, మాతా శిశు కేంద్రంలో వివిధ విభాగాల వైద్యులు చేపట్టిన ఆపరేషన్లు, ఓపి, పరీక్షల నిర్వహణపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వసతులు, సౌకర్యాల పరంగా రోగులకు సేవాలందించాలని అన్నారు. వైద్యులు, రోగులతో సేవాదృకృథంతో మెలగాలన్నారు. బయోమెట్రిక్ హాజరులో నమోదు చేసుకొని, బయోమెట్రిక్ ద్వారానే హాజరు ఇవ్వాలని, వేతనం బయోమెట్రిక్ హాజరును బట్టే చెల్లించుట జరుగుతుందన్నారు. టి-హబ్, క్యాథ్ ల్యాబ్, అన్ని విభాగాల్లో ఆధునిక సౌకర్యాలు, సదుపాయాలు అన్ని అభివృద్ధి చేస్తున్నట్లు, వీటి మేరకు రోగులకు సేవలు మెరుగవ్వాలన్నారు.వైద్యులు సమయపాలన పాటించాలన్నారు. నైట్ డ్యూటీ వైద్యులు ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలన్నారు. పిల్లల ప్రత్యేక వైద్యులు నైట్ డ్యూటీలో ఉండాలని, రాత్రి సమయాల్లో జరిగే ప్రసవాలకు సేవలు అందించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు పేదవారు వస్తారని, వారివద్ద డబ్బులు అడుగుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ఇట్టి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. భోజనం విషయంలో పర్యవేక్షణ చేయాలన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి కేసు నమోదు చేయాలని ఆయన తెలిపారు. సాధారణ ప్రసవాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రసూతి, న్యూరో, ఇఎన్ టి విభాగాల్లో కావాల్సిన వాటికి ఇండెంట్ సమర్పించాలన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు ప్రయివేటు కంటే, ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కువగా అందించేలా చూడాలన్నారు. కార్డియాక్, ఆగ్రో సేవలను మెరుగుపర్చాలన్నారు.

అన్ని విభాగాలు మెరుగైన సేవలు అందించి, ఎక్కువ రోగులు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా. బి. వెంకటేశ్వర్లు,జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, గైనిక్ హెడ్ డా. కృప ఉషశ్రీ, ఆర్ఎంఓ డా. శ్రీనివాస్, వివిధ విభాగాల బాధ్యులు, సీనియర్ రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్‌లో బతుకమ్మ వేడుకలు

### హాజరైన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, అధికారులు

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 29(విజయంన్యూస్):** బతుకమ్మ పండుగ ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టరు కార్యాలయ సిబ్బందితో బతుకమ్మ సంబరాల్లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌరమ్మకు పూజలు నిర్వహించారు. సిబ్బంది ఆటపాటలతో బతుకమ్మ సంబురాలు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, జిల్లా అధికారులు, కలెక్టరేట్ మహిళా ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




Vijayam TV

## జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను

వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యతిధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.

విజయం టివి తెలుగు న్యూస్ చానల్

# ప్రజల ఆరోగ్యం... ప్రభుత్వ బాధ్యత




(మొదటి పేజీ తరువాయి)

వల్ల గుండె సమస్యలు అధికంగా పెరుగుతున్నాయని అన్నారు. ఒకప్పుడు అరవై పైబడిన వారిలో మాత్రమే కనిపించే హృగాలు ప్రస్తుతం 40 ఏండ్లలోపు వారికి కూడా వస్తుందని, రక్తనాళాల్లో అవరోధాలే గుండెపోట్లకు ప్రధాన కారణమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏటా 1.8 కోట్ల మంది కేవలం గుండె, రక్తనాళాల సమస్యలతోనే మృత్యువాత పడుతున్నట్లు పలు నివేదికలు




చెబుతున్నాయని, దీనికి ప్రధాన కారణం మనిషి జీవన విధానం, ఆహారపు అలవాట్లే అని గుండె సంభందిత వైద్యులు చెబుతున్నారని వివరించారు. సరైన జీవనశైలి, మంచి ఆహారపు అలవాట్లతో హృద్రోగ మరణాలను 80 శాతం వరకు తగ్గించగలమన్నారు. చిన్నపాటి వ్యాయాయంతో, చక్కటి ఆహార అలవాట్లతో ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేగా గెలిచిన తొలి నాళ్ళలో ప్రస్తుత ఆసుపత్రి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి 200 పడకల ఆసుపత్రిగా పరమ చెత్తగా ఉండేదని, నాడు ఆసుపత్రి అభివృద్ధి కోసం, బయో వెస్ట్ తదితర సమస్యలపై ఇక్కడే ధర్నా చేయడం జరిగిందన్నారు. కాని నేడు ఇదే ఆసుపత్రి 500 పడకల ఆసుపత్రితో పాటు మాతా శిశు కేంద్రంను ఏర్పాటు చేసుకుని అద్భుతంగా అన్ని వసతులు, అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దామన్నారు. ఖమ్మం జిల్లాకు క్యాన్సర్ కేర్ ఆసుపత్రి మంజూరు అయిందని రానున్న రోజుల్లో కేన్సర్ సంబంధిత అన్ని చికిత్సలు, వైద్యం ఇక్కడే అందిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి చేసిన ప్రత్యేక విజ్ఞప్తి మేరకు ఖమ్మంజిల్లాకు మెడికల్ ఆసుపత్రి మంజూరు చేశారని, వచ్చే సంవత్సరం నుండి ఇక్కడ నుండి తరగతులు ప్రారంభం అవుతాయని, కేసీఆర్ ముందు చూపుతో రాష్ట్రంలో ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాల ను మంజూరు చేశారని అన్నారు. నేను రాను బిడ్డా.. సర్కారు దవాఖానకు అన్న పాటను పాడిన నానుడి నుండి.. నేడు ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఒకప్పుడు పెద్ద ఆపరేషన్ కోసం హైదరాబాద్ కు వెళ్లాల్సివచ్చేదని కానీ నేడు ఖమ్మం లోనే అన్ని సర్జరీలతో సహా అన్ని వైద్య చికిత్సలు పూర్తి ఉచితంగా చేస్తామన్నారు. తెలంగాణ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నదని, ప్రజా వైద్యం, ఆరోగ్య రంగాలలో తెలంగాణ రోజు రోజుకు గుణాత్మక పురోగతిని సాధిస్తున్నదని తెలిపారు. రాష్ట్ర నలుమూలలా వైద్య రంగంలో గణనీయమైన పురోగతి సాధిస్తుండడం రాష్ట్ర ప్రభుత్వ చిత్తశు ద్ధికి దార్శనికతకు అద్దం పడుతున్నాయన్నారు. ఇప్పటికే పలు పథకాలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, ప్రజారోగ్య పరిరక్షణ కోసం వైద్య రంగాభివృద్ధి కోసం బడ్జెట్ కేటాయింపులను భారీగా పెంచిందన్నారు. ప్రభుత్వ వైద్యారోగ్య రంగాన్ని మరింతగా పటిష్టపరిచేందుకు మానవ వనరుల పెంపునకు ముఖ్యమంత్రి



కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపారని, అందుకు అనుగుణంగా వైద్యశాఖలో 21,073 పోస్టులు కొత్తగా మంజూరు చేశారన్నారు.

కాలేజీల ఏలేజీ సీట్ల పెంపులు చేసిన బస్తీ దవా పల్లె దవాఖానల్లో, లక్ష్మి వంటి పథకాలో ఉచిత వైద్య పరీక్ష –ఇప్పటికే పలు పథకాలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, ప్రజారోగ్య పరిరక్షణ కోసం వైద్య రంగాభివృద్ధి కోసం బడ్జెట్ కేటాయింపులను భారీగా పెంచిందన్నారు. ప్రభుత్వ వైద్యారోగ్య రంగాన్ని మరింతగా పటిష్టపరిచేందుకు మానవ వనరుల పెంపునకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపారని, అందుకు అనుగుణంగా వైద్యశాఖలో 21,073 పోస్టులు కొత్తగా మంజూరు చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా సూపర్ స్పెషలిటీ ఆసుపత్రుల నిర్మాణం, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ చొప్పున అనుబంధంగా నర్సింగ్ కాలేజీల ఏర్పాటు నిర్మాణం, ఎంసిహెచ్ కేంద్రాలు, యూజీ, పీజీ, సూపర్ స్పెషలిటీ వైద్య సీట్లపెంపు, నర్సింగ్ కాలేజీ సీట్ల పెంపుతో తెలంగాణలో ప్రభుత్వ వైద్య సేవలను విస్తృతపరుస్తున్నామన్నారు. ప్రజల వద్దకే వైద్యం అనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానలు విజయవంతంగా ప్రజాదరణ పొందుతున్నాయని, అదే స్ఫూర్తితో తెలంగాణ వ్యాప్తంగా ఏర్పాటయిన పల్లె దవాఖానల్లో సేవలందుతున్నాయన్నారు.

అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాదారణ ప్రసవాలతో పాటు కేసీఆర్ కిట్, ఆరోగ్య లక్ష్మి వంటి పథకాలు ప్రజారోగ్య రంగంలో గుణాత్మక మార్పుకు దోహదం చేస్తున్నాయన్నారు.

తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ఏర్పాటుతో ఉచిత వైద్య పరీక్షలను నిర్వహిస్తూ ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వం అప్రమత్తతను కనబరుస్తున్నదన్నారు. మాత శిశు సంరక్షణ కేంద్రాలు, అమ్మఒడి వాహనాలు, ఆలన వాహనాలు, పరమ పద వాహనాలు, మార్చురీల ఆధునీకరణ, కాత్ ల్యాబ్ కేంద్రాలు, అవయవ మార్పిడి కేంద్రాలు, స్టెమ్ సెల్ థెరపీ కేంద్రాలు, జెనోమిక్ సీక్వెన్సింగ్ లాబొరేటరీలు వంటి అనేక సౌకర్యాలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నరు. ప్రజారోగ్య పరిరక్షణ దిశగా రాష్ట్ర ప్రభుత్వ చిత్తుశుద్ధికి నిదర్శనమని, తెలంగాణ హెల్త్ ప్రొఫైల్ ను రూపొందించి ఆరోగ్య తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వం బాటలు వేస్తుందన్నారు. పాలియేటివ్ కేర్ ప్రోగ్రాం, ఎన్ సిడి స్క్రీనింగ్ ప్రోగ్రాం, మిడ్ వైఫరీ ప్రోగ్రాం, ఎక్విప్మెంట్ మెయింటెనెన్స్ పాలసీ, పారిశుధ్య నిర్వహణ పాలసీ, ఆసుపత్రులలో రోగులకు డైట్ చార్జెస్ పెంపు, ఆసుపత్రులలో సహాయకులకు సబ్సిడీ భోజనం వంటి కార్యక్రమాలు అందుబాటులోకి తీసుకువచ్చి ఆరోగ్యశ్రీ సేవల పరిధిని విస్తృతపరిచామన్నారు. ప్రజల ఆరోగ్య సేవలను మూడంచెల వ్యవస్థ నుండి ఐదంచెల వ్యవస్థకు విస్తరించామని, ఆరోగ్య సేవల వికేంద్రీకరణ చేపట్టి జిల్లా కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు వైద్యాన్ని మరింత చేరువ చేసిందన్నారు. ప్రాథమిక (పిహెచ్సీ, సీహెచ్సీ), ద్వితీయ (ఎహెచ్, డిహెచ్), తృతీయ – బోధనా ఆసుపత్రి, కొత్తగా ప్రివెంటివ్, సూపర్ స్పెషలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చుమాన్నారు. ప్రివెంటివ్ వైద్యం కోసం పల్లె దవాఖాన, బస్తీ దవాఖాన, సూపర్ స్పెషలిటీ లో టిమ్స్ ఆసుపత్రులు, మౌలిక వసతుల కల్పన చేసిందన్నారు. కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ, ఆసుపత్రుల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. వైద్య పరిజ్ఞానం ఉన్న మంత్రి కృషితో అభివృద్ధిలో ముందున్నామన్నారు. ఎటువంటి మార్గం, ఆధారం లేని పేదవారే ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని, వారికి నమ్మకం కల్పించాలని అన్నారు. క్యాథ్ ల్యాబ్లో ఒక డాక్టర్ ఉన్నట్లు, మరో డాక్టర్ నియమించాలని, శాశ్వత సిబ్బందిని నియమించాలని ఆయన తెలిపారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చాకా గ్రామీణ ప్రాంత వైద్యానికి ప్రాధాన్యత నిచ్చిందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి వైద్య కళాశాల ఏర్పాటుతో వైద్య సేవలు మరింత చేరువవుతాయన్నారు. తెలంగాణ లో తప్ప ఏ రాష్ట్రంలో జిల్లాకో వైద్య కళాశాల లేదన్నారు. వైద్య కళాశాలతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఆయన తెలిపారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు మొదటిసారి ఖమ్మం జిల్లాలోని జరిగిందన్నారు. వ్యాధి రాకముందే నియంత్రణ చర్యలు ఎంతో మేలని, జబ్బు ముదిరాక ఆసుపత్రికి వెళ్ళేకంటే, ముందుగా స్క్రీనింగ్ చేసుకొని జాగ్రత్త పడటం ఉత్తమమని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లా ఆసుపత్రికి క్యాథ్ ల్యాబ్ మొట్టమొదటగా ఖమ్మం జిల్లాలోని జరిగిందన్నారు.

క్యాథ్ ల్యాబ్లో సాంకేతిక సిబ్బంది, నర్సులను అనుభవం ఉన్నవారిని నియమించామన్నారు. ఇప్పటి వరకు 207 ఏంజియోగ్రామ్ లు, 59 స్టెంట్లు, 4 ఏంజియో ప్లాస్టిలు చేపట్టినట్లు తెలిపారు. 6 నెలల్లో 60 కేసులు వచ్చాయన్నారు. ప్రభుత్వసదుపాయాల్ని ఇంకా ఎక్కువ మంది. వినియోగించుకోవాలన్నారు. ఇంకా ఎక్కువ మందిని కవర్ చేయాలన్నారు. సిహెచ్సి, పిహెచ్సి లు క్రియాశీలకంగా ఉంది, రోగులను రెఫర్ చేసేలా చూడాలన్నారు. మన ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా వైద్యాధికారి డా. మాలతీ, ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, విభాగాల హెచ్ఓడీలు, వైద్యులు సిబ్బంది ఉన్నారు.






# తెలంగాణలో రాహుల్ గాంధీ జోడో పాదయాత్ర


**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 29 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు వచ్చే సార్వత్రిక ఎన్నికల



లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపి దేశంలో కాంగ్రెస్ పార్టీకి కొత్త విధివిధానాలను కల్పించే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో సుదీర్ఘ పాదయాత్ర కన్యాకుమారి నుండి ప్రారంభమై దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో సుమారు 3570 కిలోమీటర్ల నిర్వహించనున్న భారత్ జోడో యాత్ర వచ్చే నెల 24న పాదయాత్ర తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశిస్తుందని టీపీసీసీ సభ్యులు నాగండ్ల శ్రీనివాసరావు, తెలిపారు మండల విస్తృత స్థాయి సమావేశంలో తిరుమలయపాలెం మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, అధ్యక్షతన నిర్వహించారు రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్రకు మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీమతి రేణుకా చౌదరి, ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపేందుకు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచిలో వచ్చే నెల ఒకటో తారీఖున నియోజకవర్గ స్థాయి సమావేశం బీవీ రెడ్డి, ఫంక్షన్ హాల్ లో నిర్వహించబడుతుందని ఆయన అన్నారు దీనికి ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి, హాజరవుతారని నాయక్ గూడెం నుండి సుమారు భారీ ద్విచక్ర వాహనాలతో బైక్ ర్యాలీ ఉంటుందని అనంతరం కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతారని అన్నారు. ఈ సందర్భంగా పత్రిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పన్నుల పేరుతో పేద ప్రజలపై అధిక బారం మోపుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని ప్రజా దనాన్ని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటర్ శక్తులకు అప్పగిస్తూ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రతి వర్గాన్ని మోసం చేస్తున్నారు అని అన్నారు ప్రాజెక్టుల పేరుతో కోట్ల రూపాయలు ప్రజా ధనాన్ని తమ సొంత జేబులో వేసుకున్నారని దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నున్నా రామకృష్ణ,కన్నేటి వెంకన్న, పోటు లెనిన్, ధరవత్ బాబు, జిల్లా ఐ. ఎన్. టి. యు. సి. నాయకులు రావి నాగేశ్వరావు, గాదె చెన్నారావు, బచ్చోడు ఎంపీటీసీ పాపనాయక్, కిసాన్ సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాజా సత్యనారాయణ, మండల కాంగ్రెస్ నాయకులు పొట్ల కిరణ్ కుమార్, జులకంటి సాగర్ రెడ్డి, రేఖ ముత్తయ్య, పుల్లురి పరమేష్, దడిదల రమేష్, రమణ, తేజవత్ ఉపేందర్, బానోత్ వెంకన్న, భూక్యా హనుమంతు, భూక్యా పతన రాములు, శంకర్, నారాయణ, లింగన్న, బ్రమయ్య, సుధాకర్ యాదవ్, నరేష్, ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు జి.మోహన్, యూత్ కాంగ్రెస్ నాయకులు పిడమర్తి రాజేష్, బత్తుల రమేష్, నాగుల్ మీరా, అజ్మీర మోహన్, శరత్, మహేష్, తదిదరులు పాల్గొన్నారు.

# అందరి మన్నలను పొందిన రారాజు వెంకటపతి రాజు

**వైరా సెప్టెంబర్ 29 (విజయం న్యూస్):** వైరా మండల పరిషత్ అధికారిగా మరియు మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్గా బాధ్యతలు నిర్వహించిన యన్ వెంకటపతి రాజు నేడు స్వచ్ఛందంగా పదవీ విరమణ చేస్తున్నారు. 36 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో పలు మండలాల్లో వివిధ హెూదాలో తన బాధ్యతలను వెంకటపదిరాజు నిర్వహించారు. పనిచేసిన ప్రతిచోట తనకంటూ ప్రజల నుంచి ఓ ప్రత్యేకమైన గుర్తింపు వెంకటపతిరాజు సంపాదించుకున్నారు. తన ఉద్యోగ విధి నిర్వహణలో భార్య పద్మావతి కూతుర్లు వైష్ణవి విశ్వరూప అందించిన సపోర్టు తను ఎప్పటికీ మరిచిపోవాలని అదేవిధంగా పనిచేసిన ప్రతిచోట కూడా ప్రజలు అందించిన స్ఫూర్తిని కూడా మర్చిపోలేనని వెంకటపతిరాజు పలు సందర్భాల్లో తెలిపారు. ఎంతోమంది అధికారులు విధి నిర్వహణలో పదవి విరమణ చేస్తూనే ఉంటారు కానీ తనకు ఇంకా పదవీకాలం ఉన్నప్పటికీ స్వచ్ఛందంగా తానే పదవి విరమణ చేస్తున్నాడు. వైరా మండలంలో మండల పరిషత్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన వెంకటపతి రాజు అన్ని గ్రామాలలో నిత్యం పర్యటిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా వారికి అందుబాటులో ఉంటూ ఇటు అధికార యంత్రాంగానికి అటు ప్రజాప్రతినిధులకు ఇటు ప్రజలకు అందరికీ సమాన న్యాయంగా ఉంటూ సమస్యలను పరిష్కరించిన వెంకటపతిరాజు సేవలను వైరా మండల ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు.



అదేవిధంగా వైరా మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్గా బాధ్యతలు తీసుకునే వెంకటపతి రాజు మున్సిపాలిటీలో పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు రోడ్ల నిర్మాణం ఇలా ప్రతి సమస్యను దగ్గరుండి ఆ పనులు పూర్తి చేసే విధంగా నిరంతరం జిల్లా అధికారుల సూచనల మేరకు పూర్తిచేసిన వ్యక్తి వెంకటపతి రాజు. వెంకటపతి రాజు స్వచ్ఛందంగా పదవీ విరమణ చేస్తున్న విషయం తెలిసినప్పటి నుండి అటు మండల పరిషత్ కార్యాలయంలో ఇటు వైరా మున్సిపాలిటీ తో పాటు మండలాల్లోని ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలు చాలామంది బాధపడ్డారు ఎందుకంటే ఓ మంచి అధికారి స్వచ్ఛందంగా పదవి విరమణ చేస్తున్న నేపథ్యంలో ఆయన అందించిన సపోర్టును తోటి ఉద్యోగులు మరవలేక పోతున్నారు .ఏది ఏమైనాప్పటికీ అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు మనల్ని పొంది నేడు పదవి విరమణ చేస్తున్న వెంకటపతి రాజు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని అందరూ కోరుకుంటున్నారు.

# నూతన ఎస్సై బి.కొండలరావును కలిసిన కల్లూరు మండలం డి. వి.ఎస్.ఎస్. సభ్యులు

**కల్లూరు మండలం సెప్టెంబర్ 29 (విజయం న్యూస్):** కల్లూరు మండల నూతన ఎస్సై గా బాధ్యత లు స్వీకరించిన బి.కొండలరావు ను దళిత విలేకరుల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశా రు.ఈ సందర్భంగా నూతన ఎస్సై బి.కొండల రావు మాట్లాడుతూ! కల్లూరు మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా,ఎలాంటి జూదాలకు తావు లేకుండా.. శాంతిభద్రతల విషయంలో ముక్కు సూటిగా పోలీస్ వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు.




మండలంలో ఎటువంటి అక్రమ రవాణా జరగకుండా లక్ష్మ తండా గ్రామం వద్ద పోలీస్ చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.కల్లూరు మండల ప్రజలు పోలీసుల కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం డి.వి.ఎస్.ఎస్. కమిటీ సభ్యులు ఎస్సైను శాలువతో సత్కరించారు.కార్యక్రమంలో ధర్నాసి బాలరాజు, ఉబ్బన బాబూరావు, యంగల సురేష్,కోట పుల్లయ్య, ఖమ్మంపాటి మల్లేశ్వరరావు,దామాల సురేష్ బాబు,జాన పాటి రోజ్ వేణు,ఆధురి ప్రభాకర్,చెవుల నరేష్,సంగెపు రామకృష్ణ,సింగిశాల కోటి రత్నం,పరగడుపు బాబూరావు,ఖమ్మంపాటి అప్పారావు జరపల సురేష్ లు పాల్గొన్నారు.



# బెస్ట్ హెూటల్ అవార్డు గ్రహీతకు సన్మానం..

**మణుగూరు సెప్టెంబర్ 29 (విజయం న్యూస్):** మణుగూరు పట్టణంలోని వేణు రెస్టారెంట్ యజమాని లక్కం లక్ష్మీనారాయణ కు తెలంగాణ రాష్ట్ర బెస్ట్ హెూటల్ అవార్డు గ్రహీతగా ఎన్నిక కావడంతో మణుగూరు మండలంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘ కార్యాలయంలో గురువారం ఘనంగా సన్మానించడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లక్ష్మీనారాయణ సేవలను శ్రమను కృషి పట్టుదలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర బెస్ట్ అవార్డు గ్రహీతగా ఎన్నిక కావడం పట్ల ఆ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మణుగూరు మండల మున్నూరు కాపు సంఘ అధ్యక్ష కార్యదర్శులు వన్నం. కృష్ణమోహన్, గాండ్ల సురేష్ ,బొమ్మరాత ఎల్లయ్య, కుర్రి నాగేశ్వరరావు,వలసాల వెంకటరామారావు, ఎడవల్లి వెంకటయ్య, పసునూరి ఉప్పలయ్య, మామిడిపల్లి సీతారాములు, బేతంచర్ల వెంకటేశ్వర్లు, మర్రి సారంగపాణి,గాజుల పూర్ణచంద్రరావు, మాదాసు అరవిందు కుమార్, మామిడిపల్లి ప్రసాద్, దాచేపల్లి శ్రీనివాస్, పోట్ల ముత్తయ్య, దుర్గారావు,గాండ్ల మల్లయ్య, ఐక్య కాపు ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు ఊట్కూరు సత్యనారాయణ, లక్కాకుల కిషన్, డాక్టర్ నాగరాజు, మహిళా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దాసరి కవిత, పాకాల రమాదేవి ,%ు%.లక్ష్మి యువజన నాయకులు పోట్ల శేఖర్, సురేందర్ పటేల్, మిరియాల శ్రీను, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలను
# ప్రారంభించిన జడ్పిటిసి పోశం...

**మణుగూరు సెప్టెంబర్ 29 (విజయం న్యూస్):** సెప్టెంబర్ 29 మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలో ఐసిడిఎస్ మణుగూరు వారి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను మణుగూరు జడ్పిటిసి పోశం నరసింహారావు ప్రారంభించారు. బతుకమ్మ సంబరాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే విధంగా తెలంగాణ వ్యాప్తంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున



జరుపుకోవడం తెలంగాణ ప్రజల యొక్క అదృష్టంగా భావిస్తున్నాం .ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో మణుగూరు తాసిల్దార్ నాగరాజు మణుగూరు ఎంపీడీవో వీరబాబు ,ఎంపీటీసీలు కెవి రావు ,కనితి బాబురావు సర్పంచులు కారం ముత్తయ్య ,కొమరం జంపేశ్వరి ఐ సి డి ఎస్ టీచర్లు అధికారులు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్ని దానాల్లో కల్లా అన్నదానం మిన్న...

**- బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న...**

**మణుగూరు సెప్టెంబర్ 29 (విజయం న్యూస్):** భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో శరన్నవరాత్రులు పురస్కరించుకొని దుర్గాదేవి విగ్రహం ఏర్పాటుచేసిన సందర్భంగా గురువారం జెన్కో కార్యాలయం ఆవరణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి టి పి ఎస్ సి ఈ బిచ్చన్న దంపతులు దుర్గాదేవి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని కార్మికులకు స్థానికులకు అధికారులకు వారే స్వయంగా పర్యవేక్షిస్తూ అందరికీ అన్నదానం అందే విధంగా చూస్తూ ఆయన చేతుల మీదుగా అందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని దానాల్లో కల్లా అన్నదానం మహాభాగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జెన్కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## అంగరంగవైభవంగా న్యూ సెంచరీ
# హై స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు...

### పువ్వులనే దేవతగా పూజించే సంస్కృతే బతుకమ్మ పండుగ

కరస్పాండెంట్ అషిక్ ( లైక్ )

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 29(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోని దసరా పండుగను పురస్కరించుకొని న్యూ సెంచరీ హై స్కూల్, నందు బతుకమ్మ ఉత్సవం ఘనంగా నిర్వహించనైనది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం ఆశిక్ (లైక్)సార్, అధ్యాపక బృందం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లైక్ సార్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మడితే ప్రకృతి పులకరిస్తుంది అని తెలంగాణ పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే పండుగ బతుకమ్మ. ఇది పూల జాతర, వేల ఏళ్ల ఘనచరిత్ర ఉన్న పండుగ ఇది, బతుకమ్మ ప్రకృతితో ముడిపడిన పండుగ. పువ్వులనే దేవుడిగా కొలవడం,తమ బతుకులను, కష్టాలని పాటలుగా పాడుకోవడం ఒక్క తెలంగాణ ప్రజలకు మాత్రమే చెల్లింది. ఇంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మకు తెలంగాణలో ఎంతో ప్రసిద్ధి వున్నది. బతుకమ్మ పేర్చటంలో వాడే ఆకులు,పూలు మంచి ఔషదాలు. వీటిని చెరువుల్లో కలపడం వల్ల నీటిశుద్ధి జరుగుతుంది.అందుకే బతుకమ్మ పండుగ ప్రకృతి పండుగ అయిందని పండుగ యొక్క విశేషతలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు, విద్యార్థినీ విద్యార్థులు అందరు కలిసి ఆనందంగా బతుకమ్మ ఆడారు. విశేషంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏన్కూరులో భారీ వర్షం

### - పొంగుతున్న వాగులు, వంకలు

**ఏన్కూరు, సెప్టెంబర్ 29(విజయం న్యూస్):** మండల వ్యాప్తంగా బుధవారం అర్ధరాత్రి భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, పిడుగుల శబ్దాలతో



కురిసిన వర్షంతో ప్రజలు భయాందోళన చెందారు. వివిధ గ్రామాల మధ్య వాగులు వంకలు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గురువారం కూడా వర్షం కురవడంతో పత్తి, మిర్చి పొలాల్లో నీరు నిలిచింది.

## దెబ్బతిన్న చప్తాలు- రాకపోకలకు ఇబ్బందులు

**ఏన్కూరు, సెప్టెంబర్ 29(విజయం న్యూస్):** మండలంలోని పలు గ్రామాల మధ్య నిర్మించిన చట్టాలు దెబ్బతిన్నాయి. ఫలితంగా రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రధానంగా టిఎల్ పేట ఏన్కూరు మధ్య టి ఎల్ పేట సమీపంలో వరద ప్రవాహానికి చప్తా చాలా వరకు దెబ్బతినడంతో వాహదారులు భయాందోళన చెందుతున్నారు. రేపల్లెవాడ-నాచారం గ్రామాల మధ్య రేపల్లెవాడ సమీపంలో చప్తా దెబ్బతిన్నది. ఈ రెండు పూర్తిగా తెగిపోయే అవకాశాలున్నందున సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే వాటికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని రెండు గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.






# రోడ్డు ప్రమాదంలో గాయపడిన సుదర్శన్ రెడ్డికి పొంగులేటి పరామర్శ

**ఖమ్మంరూరల్:** తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడిన ఊరడి సుదర్శన్ రెడ్డిని ఏదులాపురం గ్రామంలో పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట మద్ది కిషోర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మెండె వెంకటేశ్ యాదవ్, తుమ్మల సురేష్, పొన్నం సాయి, మైనార్టీ నాయకులు ఇమామా భాయ్, నగర నాయకులు దుంపల రవికుమార్, పండిట్, కొడాలి గోవిందరావు, గౌస్, సాయితేజ తదితరులు ఉన్నారు.



**బీరప్ప దేవాలయంలో పొంగులేటి ప్రత్యేక పూజలు**

ఖమ్మం: తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం ఖమ్మం నగరంలో పర్యటించారు.




పర్యటనలో భాగంగా ఎఫ్ సీ ఐ గోడౌన్ రోడ్డులోని బీరప్ప గుడి వద్ద నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆలయ మర్యాదలతో పొంగులేటిని ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట మైనార్టీ నాయకులు ఇమామా భాయ్, నగర నాయకులు దుంపల రవికుమార్, పండిట్, కొడాలి గోవిందరావు, గౌస్, సాయితేజ, బాణాల లక్ష్మణ్, బండా రవి, మరాఠీ బీరేష్, రమేష్, మద్ది కిషోర్ రెడ్డి, మెండె వెంకటేశ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

**రఘునాథపాలెం మండలంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన**

రఘునాథపాలెం: తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం రఘునాథపాలెం



మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని సూర్యాతండా, వాంకుడోత్ తండా, రాంక్యా తండా, పంగిడి, ఎస్.వి. బంజర, మూలగూడెం గ్రామాలను సందర్శించారు. సూర్యాతండా లో 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసిన మంచినీటి వాటర్ ప్లాంట్ను ప్రారంభించారు. కార్డు స్వైప్ చేయగానే మంచినీరు వచ్చేటట్లు టెక్నాలజీని రూపొందించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా ఇటీవల చనిపోయిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి, ఆర్థికసాయాలను అందజేశారు. వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### ప్రిన్సిపల్ చిన్నా ఆధ్వర్యంలో కన్నుల పండుగలా పూల పండుగ

**బూర్గంపహాడ్,సెప్టెంబర్ 29 (విజయం న్యూస్):** భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపాల్ చీన్యా ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు కళాశాల మహిళా లెక్చలర్లు అందరూ కలిసి సాంప్రదాయాల నడుమ పలు రకాల పూలతో బతుకమ్మలను తయారుచేసి ప్రకృతి పాటలతో నృత్యాలతో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటు తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ముందుగా విద్యార్థినీలు పేర్చిన తీరొక్క బతుకమ్మలను కళాశాలలో గల సరస్వతి దేవి విగ్రహం వద్ద పెట్టీ తల్లికి పూల మాల వేసి నమస్కరించిన అనంతరం ప్రిన్సిపాల్ చీన్యా మరియు కళాశాల సీనియర్ లెక్చలర్ సి.హెచ్ నాగేశ్వరావు మరియు ఎన్.ఎస్.ఎస్ పీవో జి.శ్రీనివాస్, కళాశాల లెక్చలర్లు, విద్యార్థినీలు కలిసి బతుకమ్మను నెత్తికి ఎత్తి కళాశాల గ్రౌండ్ లో పెట్టీ బతుకమ్మ పాటలతో ఆడి,పాడారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చీన్యా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయినటువంటి బతుకమ్మ సంబరాలు అట్టహాసంగా మన తెలంగాణ ఆడపడుచులే కాక ప్రపంచ నలుమూలలలో బతుకమ్మ సంబరాలను సాంప్రదాయకంగా నిర్వహిస్తున్నారనీ బతుకమ్మ అంటే అమ్మవారిని



పూల రూపంలో ఆవాహన చేసి ఆరాధించే పండుగనీ తొమ్మిది రోజులు పాటు ఊరు వాడ ఈ బతుకమ్మ సంబరాలను ఆడపడుచులు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఎంతో ఉత్సాహంతో ఈ పండుగ సంబరాలను జరుపుకుంటారనీ ముమ్ముందు బతుకమ్మ అంటే తెలంగాణ,తెలంగాణ అంటే బతుకమ్మ పండుగ అని గుర్తించబడుతుంది అని ఈ తరుణంలో కళాశాలలో బతుకమ్మ ఆడి,పాడడం సంతోషం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చీన్యా సీనియర్ లెక్చలర్ సి.హెచ్ నాగేశ్వరరావు మరియు కళాశాల లెక్చలర్లు సత్యంద్ర కుమార్,సుమన్ కుమార్,ముకుందం,సాహితీ,నరేష్, జరీనా,మౌనిష్,శివ, శ్రీనివాస్,నాన్ టీచింగ్ సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





### జూపల్లి ప్రదీప్ కుమార్ దశ దిన కార్యక్రమంలో

# నివాళులు అర్పించిన ప్రముఖులు

**వైరా సెప్టెంబర్ 29 (విజయం న్యూస్):** ఖమ్మం యస్ ఆర్ గార్డెన్‌లో జూపల్లి ప్రదీప్ దశ దిన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైరా నియోజవర్గం నుంచి సుమారు 30,000 మంది ప్రజలు వచ్చారు. వారితో పాటు ఎంతో మంది ప్రముఖులు,అధికారులు,నాయకులు,



కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,ఖమ్మం జిల్లా తెరాసా పార్టీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ తాతా మధు,ఖమ్మం జిల్లా కలెక్టర్ పి.వి గౌతమ్ ఐఏఎస్,ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్ ఐపీఎస్, ఐటిడిఏ పిఓ గౌతమ్ ఐఏఎస్, వైరా ఎసిపి రెహమాన్, వైరా సీఐ సురేష్, జూలూరుపాడు సీఐ వసంత్ కుమార్, రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, తెలంగాణ రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ శంకర్ నాయక్,తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం,సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,ఖమ్మం జిల్లా జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు, తెలంగాణ ఎస్సీ గురుకులాల అదనపు కార్యదర్శి హనుమంత్ నాయక్ , టిఎస్ఐడీసీ మున్సిపల్ ఆఫీసర్ వెంకటేష్ నాయక్,రాష్ట్ర రైతుసంఘ కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు,మాజీ ఎమ్మెల్సీ లు బాలసాని



లక్ష్మీనారాయణ, పోట్ల నాగేశ్వరావు, వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి,వైరా ఎంపిడిఓ మరియు వైరా మున్సిపల్ కమిషనర్ వేంకటపతి రాజు,వైరా తాసిల్దార్ నారపోగు అరుణ,వైరా మున్సిపల్ వైరా మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ లు ప్రజా పంథా రాష్ట్ర కన్వీనర్ పోటు రంగా రావు, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు,కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గా ప్రసాద్, సీపీఎం రైతు సంఘ నాయకులు బొంతు రాంబాబు ,సీపీఎం లీడర్ భూక్యా వీరభద్రమ్ గారు, CPI(ML) ఖమ్మం జిల్లా ప్రజా పంథా కార్యదర్శి గోకినపల్లి. వెంకటేశ్వర్లు, CPI (ML) వైరా ప్రజా పంథా కార్యదర్శి కంకణాలు అర్జున్ రావు,ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ బి.డి.కే రత్నం,టీడీపీ వైరా మండల అధ్యక్షులు చెరుకూరి కొణిజర్ల సర్పంచ్ రాష్ట్ర గౌరె కాపురుల సాంఘం అధ్యక్షులు మేకలమల్లి బాబు,ఇల్లందు ఏఎంసి చైర్మన్ హరి సింగ్ నాయక్, తెరాసా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి గారు,కొణిజర్ల



మరియు చింతకాని మండల meo శాంసన్ గారు, TSTTF రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ గారు,ఖమ్మం డివిజన్ కార్పొరేటర్ కూరాకుల వలరాజు గారు, LIC డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రసాద్ నాయక్ గారు మరియు వైరా నియోజక వర్గ 5 మండలాల తెరాసా పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, యూత్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అనదికారులు,పోలీస్ శాఖ వారు, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారు ప్రదీప్ కుమార్ చిత్ర పటానికి నివాళు లు అర్పించారు.

### బూర్గంపాడు మండలం కేంద్రంలో

## 42వ రోజు రిలే నిరాహారదీక్షలు

**బూర్గంపహాడ్,సెప్టెంబర్ 29(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం కేంద్రంలో గోదావరీ ముంపు ప్రాంతాలను గుర్తించి మెరుగైన పరిహారం, శాశ్వత పరిష్కారం కోసం డిమాండ్ చేస్తూ జేఏసీ నాయకులు,మహిళలు, అఖిల పక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహారదీక్షలు 42 వ రోజు రోజుకు చేరాయి.గత జూలై లో వచ్చిన వరదలకు బూర్గంపాడు మండలం లో బూర్గంపాడు, రెడ్డి పాలెం, సారపాక, మోతే, ఇరవండి పంచాయితీలో ఉన్న ప్రజలందరూ చాలా ఇబ్బంది పడుతున్నారు,ఇల్లు, పంట సాగు చేస్తున్న రైతులు బాగా దెబ్బ తిన్నారు గోదావరి వరదలకు నష్టపోయారు,4 సార్లు గోదావరి ముంపు వరద వలన రైతులు బాగా నష్టపోయారు.కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గోదావరి పంపు ప్రాంతాలను గుర్తించి 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జేఏసీ నాయకులు, మహిళలు, అఖిల పక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహారదీక్షలు 42 వ రోజుకు చేరాయి.ఈ రిలే నిరాహారదీక్ష లో జేఏసీ నాయకులు దామర.శ్రీను, మాజీ ఎమ్మెల్యే సతీమణి కుంజ వెంకటరమణ, కే వీ రమణ, గౌసియ. బేగం పాల్గొన్నారు. మరియు మహిళలు కే. అనసూర్య, కే.పావని, కే. నాగ రాజు, దరీయ బేగం, నారమ్మ, అజాజి బేగం,రహి మున్నీసా బేగం, మహాదేవ గోవిందమ్మ, సాక్షి రామ సీత తదితరులు పాల్గొన్నారు.



విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.